COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : అక్టోబర్ 25, 2016.

## ప్రయాణీకులపై భారాలు వేసే ఫ్లెక్సీ ఫేర్ చర్యలను ఆర్టీసి ఆపాలి.
## రిజర్వేషన్ వ్యవస్థను ప్రయివేటీకరించే ఆలోచన విరమించుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసికి ఉన్న సామాజిక బాధ్యతను మరిచి ప్రయివేటు బస్సు యజమానులవలే ఆర్టీసి సంస్థ కూడా బస్ టిక్కెట్ల రేట్లను ప్రజల రద్దీని బట్టి క్షణానికో పద్ధతిలో పెంచాలని నిర్ణయించడం ప్రయాణీకులను నిలువుదోపిడి చేయడమే. ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ఆర్టీసీ స్టేజ్ క్యారియర్ పర్మిట్లతో ప్రజలకు సేవలందించవలసిన సంస్థ. ప్రయివేటు బస్సు యజమానులవలె బస్సు రేట్లను సమయానుకూలంగా ప్రయాణీకుల రద్దీని బట్టి పెంచుతామనడం సహేతుకం కాదు. ఇప్పటికే వారంతరాల్లో, పండగల సెలవుల్లో అమలుజేస్తున్న ఫ్లెక్సీఫేర్ విధానం పేరుతో ప్రయాణీకుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఈ చర్యలు ఆర్టీసీ ఎడల ప్రజల్లో వ్యతిరేకతను పెంచుతున్నాయి.

మరొకవైపు రాష్ట్ర ప్రభుత్వ ప్రయివేటీకరణ సంస్కరణలో భాగంగా ఆర్టీసి ప్రధాన బస్టాండ్లలోని రిజర్వేషన్ పాయింట్లను అబిబస్ లాంటి ప్రయివేటు సంస్థలకు అప్పగించడం ఆర్టీసికి తీవ్రనష్టం. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసిలో అమలుజేస్తున్న సిబ్బంది కుదింపు చర్యలు, ప్రయివేటీకరణ సంస్కరణలు ఆర్టీసిని ప్రజలకు దూరం చేస్తున్నాయి. ప్రభుత్వం ఆర్టీసికి నిధులు కేటాయించకుండా నిర్వహణ భారాన్ని ప్రజలే భరించాలని, దానికోసం టిక్కెట్ల రేట్లు పెంచుకుంటూ పోవడం సరైనది కాదు. ఇది ఆర్టీసిని ప్రయివేటీకరించే చర్యల్లో భాగమే. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ప్రయాణీకులపై భారాలు వేసే ఈ చర్యలు విడనాడాలని సిపియం డిమాండ్ చేస్తుంది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి